క్లుప్తంగా

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా జహంగీర్


జహంగీర్

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీకి చెందిన బడుగు జహంగీర్‌ను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెరిగె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గంగేష్, హనుమంతు, కళ్లెం రాజు, నరేందర్, సదానందం పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గ సభ్యులుగా ..
మోటకొండూర్: బీజే పీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మండల కేంద్రానికి చెందిన గాజుల బాలరాజు, రవీందర్‌లను నియమిస్తూ శ నివారం ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్‌గౌడ్ అందజేశారు. ఎన్నికైన నా యకులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపా రు.

బీజేపీ జిల్లా కమిటీ సభ్యుడిగా మధుకర్‌రెడ్డి
రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బండ మధుకర్‌రెడ్డి బీజేపీ జిల్లా కమిటీ సభ్యుడిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చెస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం


జెండా ఆవిష్కరణ చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

రామన్నపేట : మండల కేంద్రంలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ యూనియన్ జెండాను ఎగుర వేశారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయం వద్ద అంబేద్కర్, పూలే, జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లాకార్యదర్శి కంచి రవికుమార్ మండల విద్యాధికారి శ్రీధర్ నాయకులు జనపాల కిషన్, చైతన్యభారతి, శ్రీనివాస్, సిబ్బంది భిక్షం, విజయ్, నాగరాజు పాల్గొన్నారు.

జార్జి రెడ్డికి ఘన నివాళి



జార్జి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం జార్జి రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ, పీడీఎస్‌యూ నాయకులు సూరిబాబు, సురేశ్, నవీన్, హరిప్రసాద్, మోజెశ్, కల్యాణ్, చందు, రాము, సురేశ్, జైపాల్, అరవింద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'పీఎం విశ్వకర్మ' బాండ్ అందజేత


బాండ్ అందజేస్తున్న బీజేపీ నాయకులు

మోత్కూరు : మండలంలోని పొడిచేడు గ్రామానికి చెందిన ఓర్సు వెంకన్న, ఓర్సు మల్లేష్‌కు మంజూరైన పీఎం విశ్వకర్మ యోజన లోన్ బాండ్‌ను శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ భువనగిరిలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు ప్రభారి పాపారావు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నకిరేకంటి మొగులయ్య, తుంగతుర్తి అసెంబ్లీ కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, సందీప్, ననుబోతుల సైదులు, నాయకులు నర్సింగ్, మహేష్, రాదారపు మల్లేషం పాల్గొన్నారు.

సాయికిరణ్‌కు సన్మానం


సాయికిరణ్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఆలేరురూరల్ : మండలంలోని బహదూర్‌పేట గ్రామానికి చెందిన వస్పరి సాయికుమార్ ఎంబీబీఎస్ డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా ఆయనను గ్రామస్తులు శనివారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వస్పరి కృష్ణవేణి, శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యదర్శి జంపాల శ్రీనివాస్, శ్రీరాములు, యాదగిరి, మైసయ్య, నర్సయ్య, మహేందర్, సురేష్ పాల్గొన్నారు.

అందని 'ఉపాధి' వేతనాలు

- రెండు నెలలుగా ఖాతాల్లో జమకాని ఉపాధి హామీ పనుల డబ్బులు
- ఇబ్బందులు పడుతున్న కూలీలు


మోటకొండూర్‌లో చెరువు పూడిక తీత పనులు చేస్తున్న ఉపాధిహామీ కూలీలు


కాటేపల్లిలో కంప చెట్లను తొలగిస్తున్న కూలీలు

మోటకొండూర్: ఉపాధిహామీ పథకంలో పనికి వెళ్లిన కూలీలకు రెండు నెలల నుంచి వేతనాలు అందడం లేదు. ఫిబ్రవరి 15 కంటే ముందు వరకు పనికి వెళ్లిన కూలీలకు మాత్రమే డబ్బులు వారి ఖాతాల్లో జమయ్యాయని అప్పటి నుంచి ఇప్పటి వరకు చేసిన పనులకు సంబంధించి ఒక్క పైసా కూడా రాలేదని కూలీలు వాపోతున్నారు. ఉపాధిహామీ పథకంలో పని చేసిన కూలీలకు పదిహేను రోజులకోసారి కూలీల డబ్బులను బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలి. కానీ అలా జరగకపోవడంతో ఏ రోజుకారోజు పనికి వెళితే గాని పొట్ట గడవని కూలీలకు డబ్బులు రాకపోవడంతో భారంగా కుటుంబాల ను నెట్టుకొస్తున్నారు. పెరుగుతున్న ధరలు ఖర్చుల సర్దుబాటు కాక ఇబ్బందులు పడుతున్నామని కూలీలు వాపోతున్నారు.

మండలంలో 6647 జాబ్ కార్డులు..
మోటకొండూర్ మండలంలో ఉపాధి హామీ జాబ్ కార్డులు 6647 ఉండగా అందులో 3998 జాబ్ కార్డులకు చెందిన 5989మంది కూలీలు పని చేస్తున్నారు. ఉపాధి హామీ పనులలో భాగంగా 262 పనులను చేర్చగా మండలంలో పూడికతీత, ఫాం పాండ్స్, నర్సరీలు, హరితహారం, కాల్వలు తీయడం, చెరువుల్లో ,కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించడం లాంటి పనులు చేస్తున్నారు.

వసతులు కరువు
జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు సరైన వసతి లేక ఇబ్బందులు పడుతున్నారు. ఎండలో పనులు చేయాల్సి వస్తోంది. ఓ వైపు కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు మెరుగైన వసతులు కల్పించి వారికి జీనవోపాధికి పాటుపడతామని చెబుతున్నా ఆ పరిస్థితులు ఎక్కడా కనిపించడంలేదు. ఉపాధి లక్ష్యాల మాట ఏమోకానీ తీవ్రమైన ఎండలకు పనులు చేపట్టాలంటే కూలీలు అల్లాడుతున్నారు. పని ప్రదేశంలో గతంలో టెంట్, మంచినీళ్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ ఉండేవి ఇప్పుడు అలాంటివి ఉండడం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు. వేసవి అలవెన్స్ ఫిబ్రవరి 20శాతం, మార్చిలో 25శాతం ఏప్రిల్, మే నెలల్లో 30శాతం, జూన్‌లో 20శాతంగా ఇవ్వాల్సి ఉండగా దాని ఊసేలేదని కూలీలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు పనిప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని కూలీలు వేడుకుంటున్నారు.

డబ్బులు జమ కాలేదు



నేను నా భర్త ఇద్దరం కలిసి ఉపాధి హామీ పనులకు వెళ్లాం. 100 రోజుల పని పూర్తి చేశాం. కానీ ఇప్పటి వరకు కూలీ డబ్బులు ఖాతాల్లో జమకాలేదు. డబ్బుల కోసం ఎదురు చుస్తూన్నాం. డబ్బులు రాకపోవడంతో భారంగా కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. వెంటనే ప్రభుత్వం స్పందించి కూలీ డబ్బులు జమ చేయాలని కోరుతున్నాం.
– బీరకాయల పెద్ద ఎల్లమ్మ, ఉపాధిహామీ కూలీ

ఇబ్బందులు పడుతున్నాం



ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస వసతులు ఉండడం లేదు. టెంట్, మంచినీటి వసతి, ఓఆర్‌ఎస్ ప్యాకెట్స్, మెడికల్ కిట్ అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నాం. పని ప్రాంతంలో అన్ని వసతులు కల్పించి ప్రభుత్వం నిర్ణయించిన కూలీ వచ్చేట్లుగా అధికారులు చర్య తీసుకోవాలని కోరుతున్నాం.
– రేగు ఐలయ్య, ఉపాధి హామీ కూలీ

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ చంద్ర సహిత, శ్రీ అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను శనివారం కనులపండువగా నిర్వహించారు. ఉదయం గర్త సంస్కారములు, గణపతి, యంత్రపూజల అనంతరం శ్రీ విశ్వేశ్వరస్వామి లింగం, గణపతి. నంది, శ్రీరామచంద్రుడు, సీతాదేవి, లక్ష్మణ, అంజనేయ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాలతో విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో హోమం, స్వామి వారి శాంతి కల్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ పాల్గొన పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, సామ రవీంరద్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్‌మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలం గౌడ్, రావుల శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, కిసాన్‌సెల్‌జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సుర్వి కాటంరాజు, సుర్వి వెంకటేశ్‌గౌడ్, సుర్వి శ్రీనివాస్, సామ జంగారెడ్డి, బొడిగె శంకరయ్య, మల్లారెడ్డి, అనిరెడ్డి జగన్‌రెడ్డి, రమేశ్, శివ, సుర్వి శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా నవగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ
ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామంలో శివాలయంలో శనివారం నవగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ నాయిని నార్సింహరెడ్డి – శశికళ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి పాల్గొన్నారు.

సీతారామలక్ష్మణ విగ్రహాల ఊరేగింపు
మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం, జామచెట్లబావి గ్రామాల మధ్య గల సీతారామలక్ష్మణ హన్మంతు సమేత నూతన జయస్తంభ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వార్ల విగ్రహాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు జల బిందెలు తీసుకొచ్చి అభిషేకం చేశారు.


జల బిందెలు ఎత్తుకుని వస్తున్న భక్తులు

గడపగడపకు కేంద్ర పథకాలను వివరించాలి


మాట్లాడుతున్న పాశం భాస్కర్

భువనగిరి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడగడపకు వెళ్లి వివరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. శనివారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన లాబార్థి సంపర్గ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ద్వారా లబ్ధిపొందిన ప్రతి లబ్ధిదారుడిని కలిసి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరాలన్నారు. ఈ నెల 15,16,17వ తేదీల్లో గడగడపకు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి బీజేపీ కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి గురించి వివరించలన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగులయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా, శివకుమార్, అశోక్‌గౌడ్, నాయకులు చిక్క కృష్ణ, పట్నం శ్రీనివాస్, పెంటయ్య,శ్యాంసుందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వైజయంతి, ఉడుత భాస్కర్, జంగయ్య, పట్నం కపిల్, రత్నపురం బలరాం, మాధురి తదితరులు పాల్గొన్నారు.

బూర నర్సయ్య గౌడ్ గెలుపునకు కృషి చేయాలి
బొమ్మలరామారం : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపునకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండలస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలను చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్‌రెడ్డి, ఎలబోయిన రవిశంకర్, గుండ్ల గోపాల్ గౌడ్, బైరగోని రమేష్‌గౌడ్, చీర గణేష్, గుల్లని మధు, డాక్టర్ పాండు, సంతోష్ రెడ్డి, నర్సింహ, శ్రీరాములు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : బూర నర్సయ్యగౌడ్ గెలుపునకు కృషిచేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ అన్నారు. బీజేపీ కార్యాలయంలో శనివారం జరిగిన బీజేవైఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వినయ్‌రెడ్డి, నరేష్, సన్నీ, లింగస్వామి, మల్లికార్జున్,శివరాం పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికే 'అమ్మ ఆదర్శ' కమిటీలు


గుండాల : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ దేవిక


మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ మనోహర్ రెడ్డి


యాదగిరిగుట్ట : ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నవీన్ కుమార్


రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యాకుబ్‌నాయక్

మోత్కూరు : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాడానికే ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసిందని ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, సంఘ బంధం లీడర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో తాగు నీరు, మైనర్ రిపేర్లు, కరెంటు పనులు, మూత్రశాలలు, బాలికల మూత్రశాలల ఏర్పాటు పనులను ఈ నెల 15న ప్రారంభించి పాఠశాలలు ప్రారంభమయ్యే వరకు పూర్తి చేయాలని సూచించారు. పనులు సకాలంలో పూర్తి చేసేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ దామోదర్, నోడల్ ఆఫీసర్ టి.గోపాల్ రెడ్డి, ఏపీఎం వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, చైర్మను పాల్గొన్నారు.

గుండాల : పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ జె.దేవిక అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ కమిటీల చైర్మన్లకు, మహిళా సంఘం అధ్యక్షురాళ్లకు, కన్వీనర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని 22 పాఠశాలల్లో అభివృద్ధి పనుల కోసం రూ.1.17 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఆ పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. పాఠశాలల అభివృద్ధి పనులను వారం చివరలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి పనికి సామాజిక తనిఖీ ఉంటుందని బాధ్యతతో జూన్ 10 లోపు పూర్తి చేయాలన్నారు. బడి వెలుపల ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లుల కమిటీలకు వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి కె.శ్రవణ్‌కుమార్, పీఆర్ఏఈ శ్రీనివాస్, ఏపీఎం అంజయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు సంతోష, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి
యాదగిరిగుట్ట రూరల్: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఎంపీడీఓ నవీన్ కుమార్ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఆయా పాఠశాల అవసరాలకు అయ్యే ఖర్చును బట్టి వాటిని వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాస్, ఏపీఎమ్ సుధాకర్, ప్రధానోపాధ్యాయులు, మండల సంఘబంధం అధ్యక్షురాలు పాల్గొన్నారు.

రామన్నపేట : పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా అమ్మ ఆదర్శ కమిటీలు చూసుకోవాలని ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ విశ్రీధర్, నోడల్‌అధికారి జ్యోతి, ఎంపీఎం రాంప్రసాద్, ఏఈ వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులు, చైర్మన్లు పాల్గొన్నారు.

వీరహనుమాన్ విజయ యాత్రను జయప్రదం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ కార్యకర్తలు

భువనగిరి : ఈ నెల 23న నవిశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వీరహనుమాన్ విజయ యాత్ర బైకు ర్యాలీని విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పోత్నక్ రాఘవేందర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎంఎస్‌ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. హిందువులపై దాడుల చేస్తే సహించేదిలేదన్నారు. అనంతరం వీరహనుమాన్ విజయ యాత్ర బైకు ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్,ఆర్‌ఎస్‌ఎస్ నల్లగొండ విభాగ్ వ్యవస్థా ప్రముఖ్ తాడం పాండు,చామ రవీందర్,సాయి, మల్లికార్జున్, వేణు, భాను, వినయ్, బీజేపీ నాయకులు చందా మహేందర్ గుప్తా, రామకృష్ణ, ప్రవీణ్, శివకుమార్ పాల్గొన్నారు.

నామినేషన్‌కు వేలాదిగా తరలిరావాలి


మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

భువనగిరిటౌన్ : ఈ నెల 19న నామినేషన్ వేస్తానని.. ఈ కార్యక్రమానికి వేలాదిగా పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం వ్యాప్తంగా అనేక సమస్యలు తిష్టవేశాయన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు అభివృద్ధిని మరిచిపోయి కుర్చీని కాపాడుకునే పనిలో పడ్డారన్నారు. నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలు మరిచి పరిపాలన సాగించాలన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికలు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సూచికగా కావాలని, నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి, జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, శాఖ కార్యదర్శి దండు గిరి, సీనియర్ నాయకులు దండు యాదగిరి, నాయకులు దండు పద్మారావు, ఆడెపు గిరి, మాయ రాణి, దండు స్వరూప, దండు ధనలక్ష్మి, నాగరాణి, స్వాతి, బట్టు లక్ష్మి, బట్టుపల్లి నవీన్ కుమార్, ఎనబోయిన లింగం పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం
రామన్నపేట : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఎం నాయకులు శనివారం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మామిడి వెంకట్‌రెడ్డి, కందుల హన్మంత్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, బావండ్లపల్లి సత్యం, బోళ్ల వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మోటె ఎల్లయ్య, దయ్యాల లక్ష్మి, గణేష్, దయ్యాల మల్లేశ్, తోటకూరి రాములు, దయ్యాల కుమార్, అమర్, కేతమ్మ, ముద్దం బాలమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఏర్పాట్ల పరిశీలన

చౌటుప్పల్ : ఈ నెల 17న శ్రీరామ నవమి సందర్భంగా ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించనున్న శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను శనివారం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి మాట్లాడుతూ మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం , పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, తూర్పాటి నర్సింహ్మ, తదితరులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘాల రుణాలను రద్దుచేయాలి


మాట్లాడుతున్న రాములు

ఆత్మకూరు(ఎం): చేనేత సహకార సంఘాల రుణాలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులను ఎదురుకుంటున్నారన్నారు. చేనేత మిత్ర పథకంను ప్రారంభించాలని కోరారు. చేనేత సహకార సంఘాల్లో ఉన్న చేనేత నిల్వలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలన్నారు. చేనేత కార్మికుడికి తెల్ల రేషన్ కార్డు మంజూరు చేసి ప్రభుత్వ పథకాలను వర్తింజేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం, మండల అధ్యక్షుడు మహేశ్వరం మురళి, కార్మికులు శ్రీరాముల సత్యనారాయణ, గుర్రం నరసింహ, గర్దాసు లింగయ్య, సుల్తాన్ కృష్ణమూర్తి, ఎలగందుల దేవదాస్, రచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అశోక్

మోత్కూరు : అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్త అవసరమని జిల్లా అగ్నిమాపక సహాయ అధికారి వి.అశోక్ అన్నారు. శనివారం మోత్కూరు అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అగ్నిమాపక ప్రమాదాలపై అవగాహన పెంచుకుని వాటి నియంత్రణ కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జ్ జి.వెంకటేశ్వర్లు, సిబ్బంది బి.అమరేందర్‌రెడ్డి, జి.రవి, డి.అర్వపల్లి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి ప్రదీప్

రామన్నపేట : విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ప్రదీప్, అడిషినల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన అన్నారు. మండలంలోని జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ మజీద్, వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ స్మిత, న్యాయవాదులు జగతయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, దంతూరి సత్తయ్య, డేవిడ్, స్వామి, శ్రవన్‌కుమార్, కె.వెంకటేష్, సాయిదీప్ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

పలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీ పార్వతీ సమేత పంచముఖ రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో శనివారం పంచామృతంతో, సుగంధ ద్రవ్యాలతో, పండ్ల రసాలతో అభిషేకాలు, త్రిశూల పుజా, నవగ్రహ హోమ పూజలు నిర్వహించారు. ఆదివారం స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు తెలిపారు.


హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

దొంగతనాల కట్టడిపై ప్రజలకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు, గంట్లసింగారం, అజీంపేట, కొండపేట, డి.రేపాక గ్రామాల్లో శనివారం దొంగతనాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ప్రజలు దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

రాజోలుబాయికి నంది అవార్డు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ రాజోలుబాయి ఉద్యోగరీత్యా ఉత్తమ సేవలు అందించినందుకుగాను జాతీయ స్థాయి నంది అవార్డు అందుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శనివారం ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆ ధ్వర్యంలో ఉగాది నంది పురస్కారాలు–2024 నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి రెడ్డి రాజోలుబాయికి నంది అవార్డు అందజేశారు.


అవార్డు అందుకుంటున్న రాజోలుబాయి

విద్యార్థికి స్టేట్ ర్యాంకు

రామన్నపేట : ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ ఎగ్జామ్ ఫలితాల్లో మ్యాథ్స్ విభాగంలో రామన్నపేట వివేకానంద హైస్కూల్‌లో నాలుగవ తరగతి చదువుతున్న పున్న హర్షసాయి రా ష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు సాధించాడు. స్టేట్‌ర్యాంకు సాధించిన హర్షసాయిని శనివారం కరస్పాండెంట్ మల్లికా ర్జున్, ఉపాధ్యాయులు మల్లేశం, స్వామి, ముత్యాలు, సునీత, శాంతి, రజిత అభినందించారు.